## ఎట్టకేలకు కుభీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ భర్తీ



ఎన్నికైన పాలకవర్గ సభ్యులు

కుభీర్, జూన్ 18 : కొంతకాలంగా పెండింగ్‌లో కొనసాగుతూ వస్తున్న కుభీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ప్రభుత్వం భర్తీ చేసింది. మండల కేంద్రం కుభీర్‌కు చెందిన గోనె కల్యాణ్ చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా గోడాపూర్‌కు చెందిన ఎస్‌కే అహ్మద్ 19 మంది డైరెక్టర్లుగా ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఎట్టకేలకు చైర్మన్ పదవి భర్తీ చేసినట్లయింది. కాగా మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్‌రెడ్డి తన పంతం నెగ్గించుకున్నారు. కాగా వెనువెంటనే బుధవారం మధ్యాహ్నం మార్కెట్ కమిటీ పాలకవర్గంతో ఏఎంసీ కార్యదర్శి ప్రమాణ స్వీకారం చేయించారు. మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఈప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై వారిని సత్కరించారు.

## భూమి కబ్జా యత్నంలో ఆరుగురి అరెస్ట్

- రూరల్ సీఐ కే ఫణిధర్

ఎదులాపురం, జూన్ 18 : ఒక మహిళ భూమిని నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా యత్నం చేసిన 15 మందిపై కేసు నమోదు చేసి ఆరుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని రూరల్ సీఐ కే ఫణిధర్ తెలిపారు. బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అనుకుంట గ్రామంలోని సర్వే నంబర్ 7/1లోని ఐదెకరాల 10 గుంటల స్థలాన్ని 1979 సంవత్సరంలో గడ్డం యాదవ రావ్ అనే వ్యక్తికి సంబంధించిన స్థలాన్ని కళావతి బాయి అనే మహిళ కొనుగోలు చేసింది. ఆ తర్వాత కళావతి బాయి 2020 సంవత్సరంలో తన వదిన అయినా గైదాని లతా వామన్‌రావ్‌కు అమ్ముకుంది. ఈ స్థలాన్ని ఎలాగైనా కొట్టేయాలని దురుద్దేశంతో పట్టణంలోని మసూద్‌నగర్ సయ్యద్ సాజిద్ అలియాస్ సాజిజుద్దీన్, శాంతినగర్‌కు చెందిన వకులాభరణం ఆదినాథ్, మహమ్మద్ ముజాహిద్ అలియాస్ పత్తి ముజ్జు ముగ్గురు ప్రధాన నిందితులు బినామీలుగా వ్యవహరించారు. బినామీల సహకారంతో నకిలీ పత్రాలు సృష్టించిన యాదవరావ్ వారసుల ద్వారా ఆ భూమిని కొనుగోలు చేసినట్టు సేల్ అగ్రిమెంట్ దస్తావేజులు తయారు చేశాడు. అలాగే బాధితురాలిని బెదిరించి స్థలం నుంచి వెళ్లగొట్టాలని ప్రయత్నం చేశారు. ఈ సందర్భంలో బాధితురాలు గైదాని లతా వామన్‌రావ్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో తన భూమిలో అక్రమంగా పత్రాలు సృష్టించి వేధిస్తున్నాడని భూమి నుంచి వెళ్లగొట్టాలని ప్రయత్నం చేస్తున్నాడని ఫిర్యాదు చేశారు. రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు. అలాగే బృందావన్ కాలనీ చింతకుంట్ల సురేశ్, శివఘాట్‌కు చెందిన సోంజోకి మోహన్‌లాల్, కిషన్, శాంతినగర్ షేక్ వహీద్, బొక్కల్ గూడకు చెందిన సయ్యద్ యాహియా, షేక్ అబిద్ షేక్ నూర్, అదేవిధంగా మొదటగా అమ్మిన వ్యక్తి గడ్డం యాదవ్ వారసులకు సహకరించిన కారణంగా వారి వారసులైన పార్వతీబాయి గడ్డంవర్, గడ్డం ప్రశాంత్, తనూజ నందకుమార్ దేశ్‌పాండే, శోభా వినాయక్ కులకర్ణి, గడ్డంవర్ రామారావ్, లలితా సుభాష్ లాంబే, దేశ్ పాండే సునీతపై కేసు నమోదు చేసి విచారణ జరుపుకున్నట్లు సీఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED


CHANGE OF NAME

I, VIJAY TULSYAN S/o. MADANLAL TULSYAN R/o. H.No.7-1-19, Dwaraka nagar, Adilabad is hereby Declare that, Hence forth be known as "TULSYAN VIJAY KUMAR" As per my all Related Documents holding Passport No. U6736842 Dt.02.03.2020 to 01.03.2030. Issued at Hyderabad, Hence Declared.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads



మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

# 30 వరకు రేషన్ బియ్యం పంపిణీ

- ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా



మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం, జూన్ 18 : మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ ఈనెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మూడు నెలల పీడీఎస్ బియ్యం సరఫరాపై స్టేజీ-1, స్టేజీ-2 మండల స్థాయి గోదాం ఇన్‌చార్జులు, డీలర్లు హమాలీలతో బుధవారం కలెక్టరేట్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ ఈనెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని, జిల్లాలో మూడు రోజుల్లో పంపిణీ పూర్తి చేయాలని పౌర సరఫరాల శాఖ అధికారులను, డీలర్లను ఆదేశించారు. కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ నిర్ణీత గడువులోగా బియ్యం పంపిణీ చేయాలన్నారు. మారుమూల ప్రాంతాల కార్డుదారులకు త్వరగా పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు. ఎంఎల్ఎస్ పాయింట్లలో తూకం కాంటాలు అందుబాటులోకి తేవాలని డీలర్లు కలెక్టర్‌ను కోరగా ఏడీ మార్కెటింగ్ ద్వారా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, పౌర సరఫరాల మేనేజర్ సుధారాణి, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

### వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని, దీంతో ఎలాంటి రోగాలు, ఇన్ఫెక్షన్లు దరిచేరవని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. పాత మున్సిపల్ కార్యాలయంలో అరుంధతి ఎస్‌హెచ్‌సీ గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎకో ప్యూర్ శానిటరీ ప్యాడ్స్ యూనిట్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు శానిటరీ ప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్ డాక్టర్ నరేందర్ రాథోడ్, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, ఎల్డీఎం, టీజీబీ ఆర్వో నాయక్, డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ మేనేజర్ పద్మభూషణ్‌రాజు, మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సాధన, టీబీ నివారణ అధికారి సుమలత, టీజీబీ మేనేజర్ ప్రసన్న కుమార్, టీఎంసీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### గంజాయి సాగు చేస్తే పథకాలు దూరం

భీంపూర్, జూన్18: రైతులు తమ చేలు, ఇంటి పెరళ్లలో గంజాయి సాగుచేస్తే రైతుభరోసా సహా ఇతర పథకాలు రద్దవుతాయని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా స్పష్టంచేశారు. భీంపూర్ మండలం గుంజాలలో బుధవారం కలెక్టర్ భూభారతి రైతుసదస్సు, ఆరోగ్య శిబిరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల సమగ్ర అభివృద్ధికి ఎన్నో పథకాలు అమలుచేస్తున్నాయన్నారు. భూభారతిలో సమస్యలు పరిష్కరించు కోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నలందప్రియ, ప్రత్యేకాధికారి కిషన్, ఎంపీడీవో గోపాలకృష్ణారెడ్డి, డీటీ హరిదాస్, ఆర్ఐ రాందాస్, వైద్యాధికారి నిఖిల్‌రాజ్, ఏవో శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులున్నారు.

## గోపీనాథ్ దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్యే



దశదిన కర్మ వద్ద కేటీఆర్‌తో ఎమ్మెల్యే జాదవ్ అనిల్

నేరడిగొండ, జూన్ 18 : హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దివంగత జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ దశదిన కర్మ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ హాజరయ్యారు. ఫిల్మ్‌నగర్‌లోని జేఆర్‌బీ కన్వెన్షన్‌లో కార్యక్రమం నిర్వహించగా, దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## ప్రశాంతంగా టీచర్ ఎల్జిబిలిటీ టెస్ట్



పరీక్ష కేంద్రల వద్ద హాల్‌టికెట్‌ను పరిశీలిస్తున్న సిబ్బంది

ఎదులాపురం, జూన్ 18: టీచర్ ఎల్జిబిలిటీ టెస్ట్ బుధవారం తొలిరోజు ప్రశాంతంగా జరిగింది. పట్టణ శివారులోని నలంద కళాశాలలో కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం, మధ్యాహ్నం జరిగిన పరీక్షల్లో విద్యార్థులు సమయానికి హాజరయ్యారు. అభ్యర్థులను ఆరగంట ముందే లోనికి పంపించారు. అభ్యర్థుల హాల్ టికెట్‌తోపాటు గుర్తింపు కార్డులను పరిశీలించి క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే లోనికి అనుమతించారు. కాగా ఉదయం పరీక్షకు 100కి 82 మంది హాజరుకాగా 18 గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం పరీక్షకు 100 మందికి 79 మంది హాజరుకాగా 21 మంది గైర్హాజరైనట్లు పరీక్షల నిర్వాహకులు తెలిపారు.

## మూడు రోజులు ఫ్లెక్సీ దుకాణాలు బంద్

ఎదులాపురం, జూన్ 18 : ఈనెల 20, 21, 22వ తేదీల్లో ఆదిలాబాద్‌లో ఫ్లెక్సీ దుకాణాలు మూసివేస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు నరేశ్ తెలిపారు. పెరిగిన ముడి సరుకులు, జీఎస్టీ వల్ల యూనిట్ నిర్వహణ భారంగా మారిందన్నారు. ఇందులో భాగంగా ఫ్లెక్సీ కొత్త ధరల నిర్ణయించామని, ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు సునీల్, సుభాశ్, ప్రశాంత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కృషితో హైమాస్ట్ లైట్లు

భీంపూర్, జూన్18: భీంపూర్ మండలంలోని గిరిజన గ్రామాలు చింతపల్లి, వడ్గాం, లక్ష్మీపూర్, రాజగడ్, డబ్బకుచి, బుర్కపల్లిలో బుధవారం రాత్రి హైమాస్ట్ లైట్లను స్థానిక బీఆర్ఎస్ నాయకులు కుడిమెత సంతోష్, మడావి లింబాజీ ప్రారంభించారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ ప్రత్యేక శ్రద్ధతో ప్రతి ఆదివాసీ గ్రామం సహా అన్ని పంచాయతీల్లో హైమాస్ట్ లైట్లు ఏర్పాటయ్యాయని స్థానికులు హర్షం వ్యక్తం జేశారు.

### పంచాయతీ పేరు మార్పు

ఉట్నూర్ రూరల్, జూన్ 18: మండలంలోని జామల్ తండా గ్రామ పంచాయతీ పేరును సాకెరా(జే) పేరు మారుస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందని ఎంపీడీవో రాంప్రసాద్ తెలిపారు. గత ప్రభుత్వం మండలంలో నూతనంగా గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసింది. అందులో సాకెరా(జే) గ్రామాన్ని ప్రంచాయతీగా ఏర్పాటు చేసిన సందర్భంలో పొరపాటుగా జామల్‌తండాగా పేరు మారింది. దీంతో గ్రామస్తులు కొన్ని రోజుల క్రితం ఉన్నతాధికారులకు విన్నవించారు. దీంతో అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోగా ప్రభుత్వం తాజాగా సాకెరా(జే)గా పేరు మార్చిందని తెలిపారు. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

### ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయుడి కూతురు

ఉట్నూర్, జూన్18 : మండలం కేంద్రంలోని ఎంపీయూపీఎస్ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయుడు చిరివెళ్ల రవికుమార్ తాను బోధిస్తున్న పాఠశాలలో కూతురు ప్రియాన్షిని నాల్గో తరగతిలో అడ్మిషన్ చేయించారు. తన కూతురిని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

### ఉచిత వైద్య శిబిరం

ఎదులాపురం, జూన్ 18 : ఆదిలాబాద్ రూరల్ మండలంలోని మాలేబోరిగాంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది బుధవారం జన్ మన్ మెడికల్ క్యాంపు నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ భాగ్యలక్ష్మి, సిబ్బంది సుభాశ్, సంగీత, ఈశ్వర్‌రెడ్డి, పల్లవి పాల్గొన్నారు.

### టిఫిన్ సెంటర్‌లో చోరీ

ఎదులాపురం, జూన్ 18 : ఆదిలాబాద్ పట్టణంలోని ఠాకూర్ హోటల్ వద్ద క్రాంతినగర్‌కు చెందిన డీ సురేశ్ టిఫిన్ సెంటర్‌లో మంగళవారం దొంగతనం జరిగినట్లు వన్ టౌన్ సీఐ బీ సునీల్ కుమార్ తెలిపారు. మంగళవారం రాత్రి 9 గంటలకు టిఫిన్ హోటల్ మూసివేసి తిరిగి ఇంటికి వెళ్లాడు. ఉదయం వచ్చి చూసేసరికి వెనుక డోర్ పగలగొట్టి క్యాష్ కౌంటర్‌లోని రూ.3 వేలు నగదును గుర్తు తెలియని దొంగలు దొంగిలించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

# స్వప్న దవాఖానలో అరుదైన న్యూరో ఆపరేషన్లు



పూర్తిగా కోలుకున్న బిక్కునాయక్




ఆపరేషన్ తర్వాత రాజశేఖర్‌ను పరీక్షిస్తున్న వైద్యులు

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 18: నిర్మల్ పట్టణంలోని స్వప్న హాస్పిటల్‌లో వైద్యులు అరుదైన న్యూరో శస్త్రచికిత్సలు చేశారు. ఇంతకు ముందు తలకు గాయమైతే నిజామాబాద్, హైదరాబాద్ దవాఖానలకు వెళ్లేవారు. ఇప్పుడు స్థానికంగానే వైద్యులు శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. నేరడిగొండ మండలం బోరిగాం గ్రామానికి చెందిన 60 ఏళ్ల బిక్కునాయక్ ఇటీవల యాక్సిడెంట్ కాగా తలకు తీవ్రగాయాలై స్పృహ కోల్పోయాడు. పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో కుటుంబ సభ్యులు నిర్మల్ పట్టణంలోని స్వప్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. న్యూరో సర్జన్ సచిన్‌బాబు, డాక్టర్ శశికాంత్ పరీక్షించి సిటీస్కాన్ తీయించి మెదడులో రక్తం గడ్డకట్టడంతో శస్త్ర చికిత్స చేసి అతని ప్రాణాలు కాపాడారు. అలాగే సొనాల మండలం బజార్‌హత్నూర్‌కు చెందిన 26 ఏళ్ల రాజశేఖర్ కారు ప్రమాదంలో తలకు తీవ్రగాయాలు అయ్యాయి. కుటుంబ సభ్యులు దవాఖానకు తీసుకువచ్చారు. వైద్యులు అన్ని రకాల పరీక్షలు చేశారు. మెదడు దెబ్బతినడంతో వైద్యులు శస్త్ర చికిత్స చేసి అతని ప్రాణాలు కాపాడారు. అత్యంత సీరియస్ పరిస్థితిలో ఉన్న వీరిని దవాఖాన వైద్యులు ఎమర్జెన్సీ ఆపరేషన్లు చేసి ప్రాణాలు కాపాడడంతో కుటుంబసభ్యులు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాడతాం

- టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు సంద అశోక్



నూతన వసతి గృహాల అధికారులకు సన్మానిస్తున్న టీఎన్జీవోస్ సభ్యులు

ఎదులాపురం, జూన్ 18: ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవోస్ పక్షాన పోరాడతామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సంద అశోక్ అన్నారు. బుధవారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, వసతి గృహ సంక్షేమ అధికారుల సర్వసభ్య సమావేశాన్ని టీఎన్జీవో సెంట్రల్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన వసతి గృహ సంక్షేమ అధికారులకు టీఎన్జీవో మెంబర్‌షిప్‌ను అందజేసి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి నవీన్, ఎన్జీవో సెంట్రల్ ఫోరం బాధ్యులు తిరుమల్ రెడ్డి, వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం అధ్యక్షుడు జే నరసింహులు, సంక్షేమాధికారులు సుజాత, ఓం ప్రసాద్, పర్వేజ్, చిన్నయ్య, జావేద్, రవి, సంధ్య, నూతన వసతిగృహ సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

## పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో మోహన్ రెడ్డి

తాంసి, జూన్ 18 : ధర్తీ ఆబా జన్‌జాతీయ గ్రామ ఉత్కర్ష్ పథకాన్ని (డీఏజేజీయూఏ) గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మోహన్ రెడ్డి కోరారు. బుధవారం గిరిగామ గ్రామంలో డీఏజేజీయూఏపై గ్రామసభ ఏర్పాటు చేశారు. పథకం నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి రవీందర్, రెవెన్యూ, ఐటీడీఏ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వెనుకబడిన జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు



మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి

తాంసి, జూన్ 18 : వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం హైదరాబాద్ మంత్రుల క్యాంపు కార్యాలయాల్లో ఇద్దరు మంత్రులకు వినతి పత్రాలను అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి, కాంగ్రెస్ నాయకులు తాంసి మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి మంత్రులతో జిల్లా సమస్యలపై వివరణ ఇచ్చి, అభివృద్ధి పనులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని మంత్రులు నాయకులకు సూచించారు. వారి వెంట పీఎసీఎస్ వైస్ చైర్మన్ ధనుంజయ్ ఉన్నారు.

## దరఖాస్తులపై సమగ్ర విచారణ చేపట్టాలి





దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ లక్ష్మి

తాంసి, జూన్ 18 : భూ భారతి దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి సమస్యలు పరిష్కరిస్తామని తహసీల్దార్ లక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని పొన్నారి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారం కోసం రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, నాయబ్ తహసీల్దార్ గణేశ్ జాదవ్, రైతులు మలపతి విలాస్, మలపతి మల్లయ్య, ఆదర్శ రైతు ఆనంద్ పాల్గొన్నారు.

## రోడ్లు, కాలువల ఆక్రమణలపై ఫిర్యాదు



ఫిర్యాదు పత్రంతో కార్యాలయం వద్ద జాదవ్ మోతీలాల్ పటేల్

నర్సాపూర్ (జీ), జూన్ 18 : మండలంలోని బూరుగుపల్లి (కే) గ్రామస్తులు ఎదుర్కొంటున్న రోడ్లు, మురికి కాలువల ఆక్రమణల సమస్యలపై అదే గ్రామానికి చెందిన జాదవ్ మోతీలాల్ పటేల్ బుధవారం మండల పంచాయతీ అధికారి పుష్పలతకు ఫిర్యాదు చేశారు. ఈ దరఖాస్తులో జాదవ్ మోతీలాల్ పటేల్ గ్రామస్తులు అక్రమంగా రోడ్లపై కంచెలు వేసి, ఇళ్లను నిర్మించారని, దీని వల్ల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఆక్రమణలపై తక్షణమే చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరించాలని జాదవ్ మోతీలాల్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు, ఉమ్మడి ఆస్తులను పరిరక్షించాలని, మండల పంచాయతీ అధికారి తగిన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## దరఖాస్తు గడువు పొడిగించాలి



కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న దివ్యాంగులు

నిర్మల్ చైన్‌గేట్/నిర్మల్ అర్బన్, జూన్,18: దివ్యాంగుల సహాయక ఉపకరణాల దరఖాస్తు గడువు జూన్ 30 వరకు పొడిగించాలని కోరుతూ తెలంగాణ దివ్యాంగుల పునరావాస అభివృద్ధి ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సట్టి సాయన్న, నాయకులు బుధవారం నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దరఖాస్తు సమయం తక్కువగా ఉండడంతో మారుమూల ప్రాంత దివ్యాంగులు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని, ఆదాయం, కులం ధ్రువీకరణ పత్రాలు తీసుకోవడానికి ఇబ్బందులు ఉన్నాయని పేర్కొన్నారు. దరఖాస్తు గడువు పొడించాలని కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో నాయకులు టీ ముత్యం, సముద్రాల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



పిప్రిలో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న అభిమన్యు సంఘం సభ్యులు

నార్నూర్, జూన్ 18: ఇటీవల పిడుగుపడి మృతి చెందిన కుటుంబాలకు అభిమన్యు సంఘం, గోండ్వానా పంచాయతీ రాయిసెంటర్ సార్‌మెడి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం పిప్రి గ్రామంలో బాధిత కుటుంబాలకు బుధవారం రూ.1,41,100 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గోండ్వానా పంచాయతీ రాయిసెంటర్ జిల్లా సార్‌మెడి మెస్రం దుర్గుపటేల్,అభిమన్యు సంఘం అడ్మిన్ మెస్రం శేఖర్‌బాబు, సిడాం జంగుపటేల్, భీంరావు, మండాడి దౌలత్‌రావు, కోట్నాక్ దేవ్‌షావ్, ఆత్రం నాగోరావు పటేల్, కొడప జాకు, మెస్రం దన్ను, మెస్రం లింగు, మెస్రం శ్రీదేవీ, ఆడా రాజు, గాదిగూడ మాజీ వైస్ ఎంపీపీ మర్సువనే యోగేశ్, కుమ్రం విఠల్‌రావు, అర్కా వసంత్‌రావు, తొడసం దేవ్‌రావు, కుమ్రం భగవంత్‌రావు పటేల్, తుకారాం ఉన్నారు.

## జవాన్‌కు ఘన స్వాగతం



సైనికుడు ఆడే శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఉట్నూర్ రూరల్, జూన్ 18: మండలంలోని లింగోజితండా గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ ఆడే శ్రీనివాస్ స్వగ్రామానికి రాగా గ్రామస్తులు బుధవారం ఆయనకు ఘనంగా స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ హరినాయక్ మాట్లాడుతూ, ఆర్మీ జవాన్ శ్రీనివాస్ భారతదేశం పాకిస్తాన్‌పై చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొని విజయవంతంగా విధులు నిర్వహించారన్నారు. దేశ రక్షణలో పాలు పంచుకున్న జవానుల త్యాగాలు వెలకట్టలేనివని అభినందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఉక్మల్, శివాజీ, వినోద్, లక్ష్మణ్, వెంకటేశ్, రవికిరణ్, అజయ్, విజయ్, రాహుల్, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## తన భూమి కబ్జా చేశారని కలెక్టరేట్‌లో పెట్రోల్ పోసుకొని నిరసన



కలెక్టరేట్‌లో ఒంటిపై పెట్రోల్ పోసుకున్న బాధితుడు ముత్యం

నిర్మల్ అర్బన్, జూన్ 18 : తన ఇంటి స్థలం కబ్జా చేశారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామానికి చెందిన బాధితుడు బీ ముత్యం బుధవారం నిర్మల్ కలెక్టరేట్ కార్యాలయంలో పెట్రోల్ పోసుకొని నిరసన తెలిపాడు. అక్కడే ఉన్న స్థానికులు, పోలీసులు బాధితుడిని అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ, కనకాపూర్ గ్రామంలోని తన సొంత భూమిని ఓ వ్యక్తి కబ్జా చేశాడని తెలిపారు. దీనిపై అడిగినందుకు కబ్జాదారుడు గత మూడు రోజుల నుంచి తనని భయభ్రాంతులకు గురిచేస్తూ వేధిస్తున్నాడని తెలిపాడు. దీంతో మానసిక ఒత్తిడికి గురవుతున్నానని, తనకు న్యాయం చేయాలని కోరుతూ కలెక్టరేట్‌కు వచ్చానని తెలిపాడు. కలెక్టరేట్ కార్యాలయంలో విధులకు ఉద్యోగులకు ఆటంకం కలిగించినందుకు బాధితుడు ముత్యంపై నిర్మల్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

### విద్యార్థులకు రిటైర్డ్ ఉపాధ్యాయుడి ప్రోత్సాహం

లక్ష్మణచాంద, జూన్ 18 : పీచర ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పీచర గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఎర్ర గంగారెడ్డి బుధవారం నగదు ప్రోత్సాహక బహుమతి అందజేశాడు. పాఠశాల నుంచి పదో తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానం సాధించిన తిప్పని అనుష్కకు రూ.5 వేలు, ద్వితీయ స్థానం సాధించిన సొన్న వైష్ణవికి రూ.3 వేలు, తృతీయ స్థానం సాధించిన సల్ల రాణికి రూ.2వేలు నగదు బహుమతి అందజేశాడు. ఇక్కడ ప్రధానోపాధ్యాయుడు సాయికృష్ణ, ఉపాధ్యాయులున్నారు.

### వాహనాలకు పత్రాలు తప్పనిసరి

ఉట్నూర్, జూన్18 : ప్రతి వాహనానికి రిజిస్ట్రేషన్ పత్రాలు తప్పనిసరని మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ హరిప్రసాద్ అన్నారు. బుధవారం అంబేద్కర్ చౌక్‌లో వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలల బస్సులు కండిషన్‌గా ఉన్నాయా, రిజిస్ట్రేషన్ పత్రాలు సరిగా ఉన్నాయా లేదా పరిశీలించామన్నారు. పత్రాలు సరిగా లేని వాటికి జరిమానాలు విధించామని తెలిపారు. ఇక్కడ ఆర్టీఏ మెంబర్ దూట రాజేశ్వర్, సిబ్బంది ఉన్నారు.

### క్రికెట్‌లో నేరడిగొండ క్రీడాకారుడి ప్రతిభ

నేరడిగొండ, జూన్ 18 : ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అండర్-19 క్రికెట్ పోటీల్లో మండలంలోని రాజురా గ్రామానికి చెందిన జాదవ్ లక్కీ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. బుధవారం ఆరెంజ్-ఎల్లో జట్లు తలపడగా అందులో ఆరెంజ్ జట్టుపై ఎల్లో జట్టు విజయం సాధించింది. ఇందులో జాదవ్ లక్కీ 38 (31) పరుగులు చేయడంతో జట్టుకు ఆ పరుగులు కీలకంగా మారాయి. ప్రతిభ కనబరిచిన క్రీడాకారుడు లక్కీకి జిల్లా యువజన క్రీడల అధికారి జక్కుల శ్రీనివాస్, జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి బహుమతులు అందజేసి అభినందించారు.

### గోదావరిలోకి చేపలు వేటకు వెళ్లద్దు

దస్తురాబాద్, జూన్ 18 : సమస్య పరిష్కారమయ్యే వరకు ఎవరూ కూడా గోదావరిలోకి చేపల వేటకు వెళ్లవద్దని ఇరు గ్రామాల మత్స్యకారులను ఏడీ రాజనర్సయ్య ఆదేశించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం దస్తురాబాద్, రాంపూర్ గ్రామాల మత్స్యకారులతో సమావేశం నిర్వహించారు. ఇరు గ్రామాల మత్స్యకారులు వాదనలు వినిపించారు. ఇరు గ్రామాల మధ్య నెలకొన్న చేపల వేట సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్తామని చెప్పారు. చేపలు వేటకు వెళ్లిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా గోదావరి వద్ద సిబ్బందిని నియమిస్తున్నామని తెలిపారు. ఇక్కడ తహసీల్దార్ బత్తు విశ్వంబర్, ఏడీఏ కిరంకర్, ఎస్ఐ సాయికుమార్, తదితరులున్నారు.

### లారీ ఢీకొని యువకుడి మృతి

భైంసా, జూన్ 18 : పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద బుధవారం తానూర్ మండలం బెల్‌తరోడా గ్రామానికి చెందిన యువకుడు సాయి (34) లారీ ఢీకొని మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే, తానూర్ మండలం బెల్‌తరోడాకు చెందిన సాయి పనుల నిమిత్తం భైంసాకు వచ్చి ఇంటికి వెళ్తుండగా లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు విషయం తెలుసుకొని అక్కడికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

### మహిళ మెడలోంచి గొలుసు చోరీకి యత్నం

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 18: నిర్మల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఓ మహిళ మెడలోంచి గొలుసు దొంగతనానికి యత్నించిన మహిళ స్థానికులకు పట్టుబడింది. జిల్లాలోని బోరిగాం గ్రామానికి చెందిన ఓ మహిళ బస్టాండ్ వద్ద కూరగాయలు కొంటుండగా మరో మహిళ ఆమె మెడలోంచి బంగారు గొలుసు కత్తిరించింది. మహిళ దొంగ అని అరవడంతో స్థానికులు నిందితురాలిని పట్టుకున్నారు. దొంగతనానికి ప్రయత్నించిన మహిళను పోలీసులకు అప్పగించారు.

### నిధులు త్వరగా మంజూరు చేయాలి

ఉట్నూర్ రూరల్, జూన్ 18: ఏజెన్సీలో పీటీజీ గిరిజనులు కట్టుకున్న ఇండ్లకు త్వరగా నిధులు మంజూరు చేయాలని మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు బుధవారం హైదరాబాద్‌లోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ శరత్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. కట్టుకున్న ఇండ్లకు బిల్లులు రాక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సీసీడీపీ నిధులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని విన్నవించారు. త్వరగా నిధులు విడుదల చేసి, ఐటీడీఏలో నెలకొన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. ఆయనతో ఐటీడీఏ మాజీ డైరెక్టర్ బాపూరావు ఉన్నారు.